https://teluguislam.net



# సాయుధ పోరాటాలు

## హిజ్రత్ అనంతరం ఖురైష్‌లు పన్నిన కుట్రలు, కుతంత్రాలు- అబ్దుల్లా బిన్ ఉబైతో జరిగిన సంప్రతింపులు

మక్కా దైవతిరస్కారులు ముస్లిములపై జరిపిన హింసా దౌర్జన్యాలెలాంటివో, ముస్లిములు హిజ్రత్ చేసి మదీనాకు తరలి వచ్చేటప్పుడు వారికి వ్యతిరేకంగా జరిపిన అక్రమాలు, హిజ్రత్ చేసినందుకుగాను ముస్లిముల ఆస్తిపాస్తులు హస్తగతం చేసుకున్న తీరు వగైరాల గురించి మనం ఇదివరకే చదువుకొని ఉన్నాం. కాని ఇప్పుడు వారి ఆగడాలు ఇంకా సమసిపోలేదు. వారు తమ రాక్షస ప్రవృత్తిని ఇంకా వదలలేకపోయారు. పైగా, ముస్లిములు వారి పట్టు నుండి జారిపోయినందున వారి ఆ ఆగ్రహం మరింత పెచ్చుపెరిగి పోయింది. ముస్లిములకు మదీనాలో ఓ ప్రశాంతమైన నెలవు లభ్యం అయిందని తెలిసి అగ్గి మీద గుగ్గిలమైపోయారు. అందుకని వారు అబ్దుల్లా బిన్ ఉబైను - అతను ఇంకా బాహాటంగా బహుదైవారాధకుడుగానే ఉన్నాడు - అన్సార్ నాయకత్వం కోసం ఎన్నుకోబడిన వ్యక్తిగా, దైవప్రవక్త(స) మదీనాకు రాకపోయినట్లయితే అన్సారులు అతనినే తమ రాజుగా నియమించుకోడానికి సన్నాహాలు చేసుకున్నారన్న విషయం ఖురైషులకు బాగా తెలుసు. గనుక అతని పలుకుబడినీ, స్థాయినీ దృష్టిలో పెట్టుకొని అతనికి ఓ బెదిరింపు లేఖను పంపించారు. ఆ లేఖలో అబ్దుల్లా బిన్ ఉబైను, అతని బహుదైవారాధక అనుయాయులను సంబోధిస్తూ: "మీరు మా మనిషికి శరణమిచ్చి ఉన్నారు. అందుకని మేము అల్లాహ్‌పై ప్రమాణం చేసి చెబుతున్నాం. మీరు అతనితో యుద్ధం అన్నా చేయండి లేదా అతణ్ణి మదీనా నుండి వెళ్ళగొట్టనన్నా వెళ్ళ గొట్టండి. అలాకాని పక్షంలో మేము మా పూర్తి బలంతో మీపై దాడిచేసి మీ యోధులనందరిని సంహరించేస్తాం. మీ స్త్రీల మానాన్ని, శీలాన్ని కూడా కొల్లగొడ్తాం జాగ్రత్త" అని ఖరా ఖండిగా తేల్చి చెప్పారు.[1]

1. అబూ దావూద్

https://teluguislam.net



ఈ లేఖ అందీఅందగానే అబ్దుల్లా బిన్ ఉబై తన బహుదైవారాధక మిత్రులందరినీ, ఖురైషుల ఆదేశాలను పాలించడానికి సమావేశపరిచాడు. ఈ విషయంలో అతను తొందరపడడానికి కారణం లేకపోలేదు. అదేమిటంటే, దైవప్రవక్త (స) అతని నుండి అధికారాన్ని, రాచరికాన్ని లాక్కున్నందున, అతని మనస్సులో ఆయన (స) ఎడల విద్వేషం బాగా పెరిగిపోయి ఉంది. అతనికి ఈ లేఖ అందడంతోనే అతనూ, అతని అనుయాయులు దైవప్రవక్త (స)తో యుద్ధం చేయడానికి సమాయత్తమయ్యారు. ఈ విషయం దైవప్రవక్త (స)కు తెలియగానే ఆయన (స) వారి దగ్గరకు వచ్చి, "ఖురైషులు చేసిన బెదిరింపుకు మీరు అతిగా ప్రభావితులై ఉన్నారట్లుంది. మీరు మిమ్మల్ని నష్టపెట్ట దలుచు కుంటే చెప్పండి, ఖురైష్ మాత్రం మీకు అంత నష్టం కలిగించలేరు. మీరు మీ కుమారులతో, సోదరులతో పోరాడదలుచుకున్నారా?" అని చెప్పారు. మహాప్రవక్త (స) గారి ఈ మాటలు విని బహుదైవారాధకులంతా తిరిగి వెళ్ళి పోయారు.[2]

అబ్దుల్లా బిన్ ఉబై అప్పుడైతే యుద్ధానికి సంబంధించిన ఆలోచనను మానుకున్నాడు. అతని అనుయాయులు బెదిరిపోయారు, విషయం వారికి అర్థమైంది కనుక అతను మిన్నకుండిపోయాడు. అయితే ఖురైషులతో అతని రహస్య మంతనాలు మాత్రం సాగుతూనే ఉన్నాయి. అతను ముస్లిములు మరియు బహుదైవారాధకుల నడుమ చిచ్చుపెట్టే ఏ అవకాశాన్నీ చేజారకుండా జాగ్రత్తపడనారంభించాడు. దీనికిగాను, అతను యూదులతో కూడా ఈ విషయంలో సహాయం పొందడానికి మంతనాలను సాగిస్తూనే ఉన్నాడు. మహా ప్రవక్త (స)గారి వివేచన, ఉన్నట్లుండి రగిలే చిచ్చును ఆర్పివేస్తూ ఉండేది.[3]

## ముస్లిములను మస్జిదె హరాంలో ప్రవేశించకుండా అడ్డుకోవడం

ఆ కాలంలోనే హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ (ర) ఉమ్రా చేయడానికి మక్కాకు వెళ్ళారు. ఆయన ఉమయ్యా బిన్ ఖల్ఫ్‌కు అతిథిగా ఉండి, అతనితో, "నేను కాబా గృహ ప్రదక్షిణ చేసుకోడానికి ఖాళీగా ఉన్న సమయం ఏదో చెప్పమని" అడిగారు. ఉమయ్యా ఆయన్ను మధ్యాహ్న సమయంలో వెంట బెట్టుకొని బయలుదేరగా మార్గంలో అబూజహల్ కలిశాడు. అతను (ఉమ

2. అబూ దావూద్ 3. సహీ బుఖారి-2/655,656, 916,924

https://teluguislam.net



య్యాను సంబోధిస్తూ), "అబూ సుఫ్‌వాన్! నీ వెంట ఉన్న ఈ వ్యక్తి ఎవరూ" అని అడిగాడు. జవాబుగా ఉమయ్యా, "ఈయన సఅద్" అని పరిచయం చేశాడు. అప్పుడు అతను సఅద్‌ను ఉద్దేశించి, "ఓహో! నీవు ఎంత తీరిగ్గా కాబా గృహం తవాఫ్ చేస్తున్నావే! మిమ్మల్ని ధర్మభ్రష్టులు వారి రక్షణలో తీసు కున్నారు కదా! మీరు వారికి సహాయపడతామని బీరాలు కూడా పలుకు తున్నారట. విను! దైవసాక్షి! నీవేగనక అబూ సుఫ్‌వాన్ వెంట ఉండి ఉండకపోతే నీ ఇంటికి క్షేమంగా తిరిగి వెళ్ళేవాడవు కావు!" అన్నాడు. ఇది విన్న హజ్రత్ సఅద్(ర)కు కోపం వచ్చి, "నీవు కూడా బాగా విను, దైవసాక్షి! నీవే గనక నన్ను ఈ తవాఫ్ చేయకుండా అడ్డుకున్నావో, నేను కూడా నీ దృష్టిలో అంతకంటే విలువైన దాన్నుండి అడ్డుకోగలను" (అంటే మదీనావాసుల దాపు నుండి వెళ్ళే నీ (వర్తక బిడారాన్ని) మార్గం నుండి అన్నమాట)[4]అని బదులిచ్చారు.

## ముహాజిర్లకు ఖురైషుల బెదిరింపు

ఆ పిదప ఖురైష్, ముస్లిముల వద్దకు, "మీరు మక్కా నుండి తప్పించుకొని బయటబడ్డారని గర్వపడకండి, మేము యస్రిబ్‌కు చేరి మిమ్మల్ని సర్వనాశనం చేస్తాం" అనే బెదిరింపును పంపించారు.[5]

ఇది కేవలం ఒక బెదిరింపే కాదు, దైవప్రవక్త (స)కు ఖురైష్ ఎత్తుగడలు, దురాలోచనల గురించి పూర్తిగా తెలిసిన పిమ్మట ఆయన (స) రాత్రి పూట నిద్రించేవారుకారు. సహాబా(ర)గారి పహరాలో ఉండేవారు(సహీ బుఖారి). మరియు సహీ ముస్లిమ్ గ్రంథంలోని హజ్రత్ ఆయిషా (ర)గారి ఉల్లేఖనం ప్రకారం, మహాప్రవక్త (స) మదీనాకు అరుదెంచిన తరువాత ఓ రోజు నిద్రపోకుండా మేల్కొని ఉన్నారు. "నా సహాబాల్లో ఎవరైనా ఈ రాత్రి నా వద్ద పహరా కాస్తే ఎంత బాగుండును" అని కూడా అన్నారు. అంతలోనే ఆయుధాల చప్పుళ్ళు వినరాగా, "ఎవరూ?" అని అడిగారు. "నేను 'సఅద్ బిన్ అబీ వికాస్'ను దైవప్రవక్తా!" అని సమాధానం వచ్చింది. "ఎందుకొచ్చినట్లు" అని అడిగారాయన (స). "నా మనస్సులో మీ గురించి ప్రమాద శంక ఉత్పన్న మైంది. అందుకని నేను పహరా కాయడానికి వచ్చాను" అని బదులిచ్చా రాయన. ఇది విన్న దైవప్రవక్త (స) ఆయన్ను దీవించి నిశ్చింతగా నిద్రపోయారు.[6]

---

*4. బుఖారి, కితాబుల్ ముగాజీ-2/563 5. రహ్మతుల్ లిల్ ఆలమీన్-1/116*

ఈ పహారాలు కొన్ని రాత్రుల వరకే పరిమితం కాలేదన్న విషయం గమనార్హం. ఈ పహారాలు శాశ్వతంగా ఉండేవి. ఓ రాత్రి దైవప్రవక్త (స) గారు ఉన్నచోట పహారా కాయడం జరుగుతోంది. అప్పుడు, "అల్లాహ్ మిమ్మల్ని సురక్షితంగా ఉంచుతాడు" అనే దివ్యవాణి అవతరించింది. అప్పుడు మహాప్రవక్త (స) తల బయటకు తీసి, "ప్రజలారా! వెనక్కు వెళ్ళిపోండి, అల్లాహ్ నన్ను రక్షించే బాధ్యత తీసుకున్నాడు" అన్నారు.

ఈ ప్రమాదం కేవలం మహాప్రవక్త (స) గారొక్కరి మట్టుకే పరిమితంగా లేదు. ముస్లిములందరికీ ప్రమాద శంక ఉండింది. హజ్రత్ ఉబై బిన్ కఅబ్ (ర)గారి ఉల్లేఖనం ప్రకారం, దైవప్రవక్త (స), ఆయన అనుచరులు మదీనాకు అరుదెంచిన తరువాత, అన్సారులు వారికి తమ వద్ద రక్షణ కల్పించినప్పటి నుంచి పూర్తి అరేబియా ద్వీపకల్పమే సంఘటితంగా ఆయన(స)కు ఎదురు నిలిచింది. అందుకని వారు ఆయుధాలు లేకుండా రాత్రి గడపడంగానీ, నిరాయుధులుగా తిరగడంగానీ చేయలేదు.[7]

## యుద్ధం అనుమతి

మదీనాలో ముస్లిముల మనుగడకే సవాలుగా నిలుచున్న ఆ విషమ ఘడియల్లోనే అల్లాహ్ ముస్లిములకు యుద్ధం చేసే అనుమతిని ఇచ్చాడు. కాని ఆ యుద్ధం వారిపై విధిగా చేయడం జరుగలేదు. ఈ సందర్భంలో అల్లాహ్ ఆదేశాలు ఏవైతే అవతరించాయో అవి ఇలాగున్నాయి:

أُذِنَ لِلَّذِينَ يُقَاتَلُونَ بِأَنَّهُمْ ظُلِمُوا ۚ
وَإِنَّ اللَّهَ عَلَىٰ نَصْرِهِمْ لَقَدِيرٌ ﴿٣٩﴾

"ఎవరితోనైతే యుద్ధం కొనసాగుతోందో వారికి కూడా యుద్ధం చేసే అనుమతి ఇవ్వబడింది. ఎందుకంటే వారు పీడితులు. నిశ్చయంగా అల్లాహ్ వారిని ఆదుకోవడానికి సమర్థుడు." (22:39)

ఆ తరువాత ఈ ఆయత్‌లకు సంబంధించినవే మరికొన్ని ఆయత్‌లు అవతరించాయి. వాటిలో, ఈ అనుమతి కేవలం యుద్ధానికి బదులు యుద్ధమే కాకుండా అసత్యాన్ని తుదముట్టించి అల్లాహ్ చిహ్నాలను నెలకొల్పడం అని చెప్పడం జరిగింది.

---

6. ముస్లిమ్-2/280; సహీ బుఖారి-1/404
7. జామియా తిర్మిజి - హజ్రత్ ఆయిషా(ర)-2/130

https://teluguislam.net



اَلَّذِيْنَ اِنْ مَّكَّنّٰهُمْ فِي الْاَرْضِ اَقَامُوا الصَّلٰوةَ وَاٰتَوُا الزَّكٰوةَ وَاَمَرُوْا بِالْمَعْرُوْفِ وَنَهَوْا عَنِ الْمُنْكَرِ

"మేము గనక వారికి భూమిపై అధికారాన్ని ప్రసాదిస్తే, వారు నమాజు స్థాపిస్తారు, జకాత్ ఇస్తారు, మంచిని చేయమని ఆజ్ఞాపిస్తారు, చెడు నుండి నిరోధిస్తారు. సకల వ్యవహారాల అంతిమ నిర్ణయం అల్లాహ్ చేతులలో ఉంది." (22 : 41)

ఈ అనుమతి హిజ్రత్ తరువాత మదీనాలో అవతరించిన అనుమతి. మక్కాలో కాదు అన్న విషయం ఇట్టే అర్థం అవుతోంది. అయితే దాని అవతరణ కాలం ఖచ్చితంగా చెప్పలేకుండా ఉన్నాం.

యుద్ధం చేసే అనుమతి అయితే అవతరించింది. కాని ఏ పరిస్థితుల్లో ఈ అనుమతి అవతరించిందో, ఆ పరిస్థితి ఖురైష్ యొక్క హద్దులు మీరి ప్రవర్తించే ప్రవర్తన వల్ల ఉత్పన్నమైందే. అందుకని, ముస్లిములు తమ అధికార పరిధిని ఖురైషులు ప్రయాణించే వ్యాపార మార్గం వరకు విస్తరింపజేయాలన్నది వివేచనతో కూడిన విషయం. ఈ మార్గం మక్కా నుంచి సిరియాకు వెళ్ళే మార్గం. కాబట్టి దైవప్రవక్త (స) ఈ అధికార విస్తరణ కోసం రెండు ప్రణాళికల్ని సిద్ధం చేశారు.

1. ఏ తెగలైతే ఈ వ్యాపార రహదారికి ఇరుప్రక్కలు లేదా ఈ మార్గం నుండి మదీనా వరకు వ్యాపించి ఉన్న భూభాగంలో నివసిస్తున్న తెగలతో మిత్రత్వం, సహాయసహకారాలు మరియు నిర్యుద్ధ ఒడంబడిక చేసుకోవడం.

2. రెండో ప్రణాళిక ఈ రహదారిపైకి గస్తీ పటాలాలను పంపించడం.

మొదటి ప్రణాళికా విషయంలో, గతంలో యూదులతో చేసుకున్న ఒడంబడికలాంటి ఒడంబడికనే వీరితో చేసుకోవడం. మహాప్రవక్త (స) సైనిక కవాతులు, గస్తీలు ప్రారంభించడానికి ముందు జుహ్నియా తెగతో అలాంటి ఒడంబడిక (అంటే మిత్రత్వం, సహాయసహకారాలు అందించుకోవడం మరియు నిర్యుద్ధ ఒడంబడిక అన్నమాట) కుదుర్చుకోవడం జరిగింది. వీరి ఆవాసం మూడు మజిలీల్లో- అంటే ఒక్కొక్క మజిలీ 45 నుండి 50 మైళ్ళ దూరంలో- ఉంది. ఇదే కాకుండా గస్తీ సమయంలో మరికొన్ని తెగలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. ఆ వివరాలు ముందు రాబోతున్నాయి.

https://teluguislam.net



## సరాయా మరియు గజ్వాలు [8]

యుద్ధం చేసే అనుమతి లభించగానే ఈ రెండు ప్రణాళికలను అమలు చేయడానికిగాను ముస్లిములు సైనిక గస్తీలను నిర్వహించనారంభించారు. మదీనా పరిసర ప్రాంతాల్లోని మార్గాల్లో, ముఖ్యంగా మక్కా నుండి మదీనాకు వచ్చే ప్రధాన రహదారిపై దృష్టిని ఉంచవలసి ఉంది. ఈ మార్గాలపై నివసించే తెగలతో సంధి కూడా కుదుర్చుకోవలసి ఉంది. ఈ సైనిక గస్తీల ముఖ్యోద్దేశ్యం, మదీనా పరిసర ప్రాంతాల్లో నివాసముంటున్న బద్దూలకు, ఆటవిక జాతులకు మరియు వివిధ తెగలకు, ముస్లిములు ఇదివరకటిలా బలహీనులు కారు, శక్తిని బాగా పుంజుకున్న వర్గమన్న విషయం తెలిసిరావడం. అదే కాకుండా ఖురైషులు అవలంబిస్తున్న తీవ్రమైన వైఖరికి వారు మునుముందు తీవ్రమైన దుష్పరిణామాన్ని ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించడం. ఇప్పటికైనా మక్కా ఖురైషులు తమ వైఖరిని సరిదిద్దుకుని, దైవమార్గంలో ముస్లిములకు అడ్డుగా నిలువకుండా దైవప్రచార సందేశాన్ని స్వతంత్రంగా అరేబియాలో విస్తరింపజేసే వీలును కలిపిస్తే, వారి ఆర్థిక, ఔపాధిక వనరుల్ని రక్షించుకో గలరని, దానికి వారు ముస్లిములతో సంధికి దిగిరావాలని చెప్పడం. ఈ ప్రధాన ఉద్దేశ్యాలను దృష్టిలో పెట్టుకునే ముస్లిములు తమ సైనిక గస్తీలను అధికం చేయనారంభించారు.

ఈ సరాయా మరియు గజ్వాలకు సంబంధించిన వివరాలు టూకీగా ఇవి:

### 1. సరియా సీఫల్ బహ్ర్ [9] (రమజాన్ నెల హిజ్రీ శకం.1 - మార్చి క్రీ.శ.623)

అల్లాహ్ ప్రవక్త (స), హజ్రత్ హమ్జా బిన్ అబ్దుల్ ముత్తలిబ్(ర)ను ఈ సరియాకు నాయకునిగా చేసి ముప్పై మంది ముహాజిర్లతో సిరియా నుండి వచ్చే ఓ ఖురైషుల వర్తక బిడారాన్ని కనుగొనేందుకు పంపించడం జరిగింది. ఆ బిడారంలో మూడు వందల మంది వరకు ఉన్నారు. వీరిలో అబూ జహల్

---

8. గజ్వా అంటే మహాప్రవక్త(స) స్వయంగా పాల్గొన్న సైనిక యాత్ర. ఆ యాత్రలో యుద్ధం జరిగినా జరగకపోయినా అది గజ్వాగానే పిలువబడుతుంది. అలాగే 'సరియా' అంటే దైవప్రవక్త(స) పాల్గొనని సైనిక యాత్ర. 'సరియా'కు బహువచనమే సరాయా.

9. సీఫుల్ బహ్ర్ అంటే సముద్ర తీరం అని అర్థం.

https://teluguislam.net



కూడా ఉన్నాడు. ముస్లిములు 'గీజ్'[10] అనే పరిసర ప్రాంతంలో సముద్ర తీరానికి వెళ్ళినప్పుడు ఆ బిడారం వారికి ఎదురైంది. ఇరుపక్షాలు యుద్ధం కోసం బారులు తీరారు. కాని జుహైనా తెగకు చెందిన ఓ సర్దారు మజ్దీ బిన్ అమ్రూ ఇరుపక్షాలకు మిత్రుడైనందున అతను ప్రయత్నం చేసి ఆ యుద్ధం జరగకుండా ఆపేశాడు.

హజ్రత్ హమ్‌జా చేతిలో ఉన్న యుద్ధ పతాకం, దైవప్రవక్త(స) తమ చేతుల మీదుగా ఆయనకు ఇచ్చిన మొదటి పతాకం. దాని రంగు తెలుపు. దాన్ని హజ్రత్ అబూ మర్సిద్ కనాజ్ బిన్ హసీన్ గన్వీ(ర) ఎత్తుకొని ఉన్నారు.

### 2. సరియ్యా రాబిగ్ (షవ్వాల్ మాసం, ఒకటవ హిజ్రీ శకం - క్రీ.శ. ఏప్రిల్ 623)

మహాప్రవక్త (స), హజ్రత్ అబూ ఉబైదా బిన్ హారిస్ బినుల్ ముత్తలిబ్ (ర) గారికి అరవై మంది ముహాజిర్ల ఉష్ట్రారోతుల్నిచ్చి పంపించిన సరియ్యా అది. 'రాబిగ్' లోయలో అబూ సుఫ్‌యాన్ ఎదురుపడ్డాడు. అతని వెంట రెండొందల మంది ఉన్నారప్పుడు. ఇరుపక్షాలు బాణాలు సంధించుకున్నాయి. అంతేతప్ప ఎలాంటి యుద్ధం జరగలేదు.

ఈ సరియ్యాలో మక్కాకు చెందిన ఇద్దరు వ్యక్తులు ముస్లిములతో వచ్చి కలిసిపోయారు. వారిలో ఒకాయన హజ్రత్ మిగ్దాద్ బిన్ అమ్రూ అల్ బహ్రానీ (ర), ఇంకొకరు ఉత్బా బిన్ గుజ్వాన్(ర). వీరిరువురు ఇదివరకే ఇస్లామ్ స్వీకరించారు. ఎలాగో ఓలాగు ముస్లిములతో చేరిపోదామనే ఉద్దేశ్యంతోనే ఈ బిడారం వెంట వచ్చినవారు.

హజ్రత్ అబూ ఉబైదా జెండా రంగు కూడా తెలుపే. ఇది హజ్రత్ మిస్తహ్ బిన్ అసాసా బిన్ ముత్తలిబ్ బిన్ అబ్దె మునాఫ్ (ర)గారి చేతిలో ఉంది.

### 3. సరియ్యా ఖర్రార్[11] (జీఖాదా, హిజ్రీ శకం 1 - క్రీ.శ. మే 623)

ఈ సరియ్యా అమీర్‌గా దైవప్రవక్త(స), హజ్రత్ సఅద్ బిన్ అబీ విఖాస్ (ర) ను నియమించారు. వారి వెంట ఇరవై మంది సైనికులున్నారు. వీరిని కూడా ఖురైషుల వర్తక బిడారం ఆచూకీ కోసమే పంపించడం జరిగింది.

---

*10. గీజ్, ఎర్రసముద్రం దాపున 'యంబూ' మరియు 'మర్వా' నడుమగల ఓ ప్రదేశం.*

*11. హుజ్ఫాకు దాపున ఉన్న ఓ ప్రదేశం.*

https://teluguislam.net



వెళ్ళేటప్పుడు ఖర్రార్ దాటి వెళ్ళవద్దని తాకీదు కూడా చేసి పంపించడం జరిగింది. వీరు కాలినడకనే బయలుదేరారు. రాత్రి పూట ప్రయాణిస్తూ పగటి పూట ఎవరి కంటబడకుండా దాగి ఉండేవారు. అయిదో రోజు ఉదయాన ఖర్రార్‌కు చేరినప్పుడు, బిడారం ఒక రోజు ముందే వెళ్ళిపోయిందని తెలిసింది.

ఈ సరియ్యా పతాకం కూడా తెలుపు రంగుదే. దీన్ని హజ్రత్ మిగ్దాద్ బిన్ అమ్రూ (ర)ఎత్తుకొని ఉన్నారు.

### 4. గజ్వయె అబ్వా లేదా వద్దాన్[12] (సఫర్, హి.శ. 2 - క్రీ.శ. ఆగస్టు 623)

ఈ సైనిక కార్యంలో డెబ్భై మంది ముహాజిర్ల వెంట దైవప్రవక్త(స) కూడా ఉన్నారు. మదీనా బాధ్యతనంతా ఆయన(స), హజ్రత్ సఅద్(ర) బిన్ ఉబాదాకు అప్పగించి వెళ్ళారు. ఈ ఆపరేషన్ ధ్యేయం మార్గమధ్యంలోనే ఓ వర్తక బిడారాన్ని అడ్డుకోవడం. మహాప్రవక్త(స) వద్దాన్ వరకు వెళ్ళినా అది తారసపడలేదు.

ఈ గజ్వాలోనే దైవప్రవక్త(స) బనూ జమ్రా తెగ సర్దారు, 'అమ్రూ బిన్ మఖ్షిజ్జమరీ'తో స్నేహ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఒప్పందం ఇలా రాయ బడింది:

"ఇది జమ్రా కోసం అల్లాహ్ ప్రవక్త(స) తరఫున రాసి ఇచ్చిన పత్రం. వీరు తమ ధన ప్రాణాల విషయంలో నిశ్చింతగా ఉండాలి. వీరిపై ఎవరైనా దాడి చేస్తే వారికి వ్యతిరేకంగా సహాయం చేయడం జరుగుతుంది. అయితే వీరు దైవధర్మానికి వ్యతిరేకంగా యుద్ధం చేస్తే తప్ప. ఈ ఒప్పందం శాశ్వతమైన ఒప్పందం. మా సహాయం కోసం వారిని పిలిచినప్పుడు వారు రావలసి ఉంటుంది."[13]

మహాప్రవక్త(స) స్వయంగా బయలుదేరిన సైనిక ఆపరేషన్ ఇది. పదిహేను రోజుల వరకు మదీనాను వదిలి బయట గడిపి తిరిగి వచ్చారాయన. ఈ సైనిక పటాలం జెండా రంగు తెలుపు. హజ్రత్ హమ్‌జా(ర) దాన్ని ఎత్తుకున్నారు.

---

12. మక్కా మరియు మదీనా నడుమన ఉన్న ప్రదేశం. ఇది రాబిగ్ నుండి మదీనాకు వెళ్ళే మార్గంపై 29 మైళ్ళ దూరాన ఉంది. అబూ వద్దాన్ అనేది దాని దాపులోనే ఉన్న మరో ప్రదేశం పేరు.
13. అల్ మవాహిబ్ అల్‌లదునియహ్-1/75

https://teluguislam.net



**5. గజ్వయె బువాత్ (రబీఉల్ అవ్వల్, హి.శ. 2 - క్రీ.శ. సెప్టెంబర్ 623)**

ఈ పోరాటం కోసం దైవప్రవక్త(స) రెండొందల మంది సహాబా(ర)లను తోడ్కొని బయలుదేరారు. దీని లక్ష్యం కూడా ఖురైష్ వర్తక బిడారాన్ని అడ్డుకోవడం. ఈ బిడారంలో ఉమయ్యా బిన్ ఖల్ఫ్ వెంట ఖురైషులకు చెందిన వంద మంది మరియు రెండొందల ఒంటెలున్నాయి. మహాప్రవక్త(స) 'రిజ్వా' దాపులోని 'బువాత్'[14] వరకు వెళ్ళారు. కాని అది వారికి తారసపడలేదు. ఈ గజ్వా సందర్భంలో దైవప్రవక్త (స) మదీనాకు హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్(ర)ను అమీరుగా చేసి వెళ్ళడం జరిగింది. దీని పతాకవర్ణం కూడా తెలుపే. ఇది హజ్రత్ సఅద్ బిన్ అబీ వికాస్ (ర)గారి చేతిలో ఉంది.

**6. గజ్వయె సుఫ్వాన్ (రబీఉల్ అవ్వల్, హి.శ.2 - క్రీ.శ. సెప్టెంబర్ 623)**

ఈ పోరాటానికి వెళ్ళడానికి కారణం, 'జబిన్ జాబిర్ ఫహరీ' అనే బహుదైవారాధకుడు ఓ చిన్న సైనిక పటాలంతో వచ్చి మదీనా పరిసర పచ్చిక మైదానాల్లో మేస్తున్న కొన్ని పశువుల్ని తోలుకొని వెళ్ళడం. దైవప్రవక్త(స) డెబ్భై మంది సహాబా (ర)లతో అతణ్ణి వెంటాడారు. బద్ర్ దరిదాపులో ఉన్న సఫ్వాన్ లోయ వరకు వెళ్ళినా అతడు వారికి దొరకలేదు. ఎలాంటి పోరాటం జరగ కుండానే తిరిగి వచ్చారు. ఈ గజ్వాను కొందరు గజ్వయె బద్రె ఊలా (మొదటి బద్ర్ పోరాటం)గా అభివర్ణిస్తారు.

ఈ గజ్వాకు వెళ్ళేటప్పుడు దైవప్రవక్త(స) మదీనా పాలనా పగ్గాలను జైద్ బిన్ సాబిత్(ర)కు అప్పగించి వెళ్ళడం జరిగింది. ఈ గజ్వా పతాకం రంగు తెలుపు. దీన్ని హజ్రత్ అలి(ర) ఎత్తుకొని ఉన్నారు.

**7. గజ్వయె జిల్ ఉషైరా ( జమాదిల్ఊలా మరియు జమాదిల్ ఉఖ్రా మాసాలు, హి.శ. 2 - క్రీ.శ. నవంబరు, డిసెంబరు 623)**

ఈ సైనిక కార్యంలో నూటా యాభై లేదా రెండొందల మంది ముహాజిర్లు పాల్గొన్నారు. అయితే ఈ దండు వెంట వెళ్ళమని మహాప్రవక్త(స) ఎవ్వరినీ బలవంత పెట్టలేదు. స్వారీ కోసం కేవలం ముప్ఫై ఒంటెలే ఉన్నాయి. ఈ

---

14. బువాత్ మరియు రజ్వా అనేవి 'జుహైనా' కొండ వరసల్లోని రెండు కొండలు. అసలు అవి రెండూ ఒకే పర్వతానికి చెందిన రెండు శాఖలు. ఇవి సిరియా వెళ్ళే రహదారి ప్రక్కన మదీనాకు 48 మైళ్ళ దూరంలో ఉన్న పర్వతాలు.

https://teluguislam.net



సైనికులు వంతులవారీగా వాటిపై స్వారీ చేశారు. ఈ సరియ్యా లక్ష్యం, సిరియాకు వెళ్ళే ఓ వ్యాపార బిడారం. ఇది మక్కా నుండి బయలుదేరినట్లు దాని వెంట ఖురైషులకు చెందిన బోలెడు వర్తక సామగ్రి ఉన్నట్లు తెలిసింది. దైవప్రవక్త(స) దాన్ని పట్టుకోడానికి 'జుల్అషైరా'[15] వరకు వెళ్ళారు. అప్పటికే బిడారం చేయి దాటిపోయింది. సిరియా నుండి తిరిగి వచ్చేటప్పుడు దాన్ని పట్టుకోడానికి ప్రయత్నించిన బిడారమే అది. అయితే దానికి బదులుగా బద్ర్ యుద్ధం సంభవించింది.

ఈ సైనిక కార్యం కోసం దైవప్రవక్త (స) జమాదిల్ ఊలా నెల చివరి రోజుల్లో బయలుదేరినట్లు ఇబ్నె ఇస్హాక్ ఉల్లేఖనం ఉంది. తిరిగి జమాదిల్ ఉఖ్రాలో తిరిగివచ్చారు. ఈ కారణంగానే మాసానికి సంబంధించిన ఖచ్చితమైన సమాచారం విషయంలో చరిత్రకారుల నడుమ అభిప్రాయ భేదం ఉంది.

ఈ గజ్వాలో దైవప్రవక్త(స), బనూ ముద్లిజ్, వారి మిత్రపక్షాలైన బనూ జమ్రా తెగలతో నిర్యుద్ధ ఒడంబడికను చేసుకోవడం జరిగింది.

ప్రయాణంలో మదీనా బాగోగులను చూడడానికి మహాప్రవక్త(స), హజ్రత్ అబూ సల్మా బిన్ అబ్దుల్ అసద్ మగ్జూమీ(ర)కి బాధ్యతను అప్ప జెప్పారు. ఇప్పుడు కూడా ఈ గజ్వా ధ్వజం తెలుపు రంగుదే. ఈ పతాకం హజ్రత్ హమ్జా(ర) గారి చేతిలో ఉంది.

**8. సరియ్యయె నఖ్లా (రజబ్ మాసం, హి.శ.2 - క్రీ.శ. జనవరి 624)**

ఈ సైనిక కార్యానికి మహాప్రవక్త (స), హజ్రత్ అబ్దుల్లా బిన్ హజష్ (ర)గారిని నాయకునిగా నియమించి పంపించారు. ఇందు పన్నెండు మంది ముహాజిర్లే ఉన్నారు. ఇద్దరేసి వ్యక్తులకు ఒక ఒంటె చొప్పున ఉంది. వీరు వాటిపై వంతులవారీగా ఎక్కి వెళ్ళారు. ఈ పటాలం అమీరు (నాయకుడు)కు మహాప్రవక్త(స) ఓ లేఖ అందిస్తూ, రెండు రోజుల ప్రయాణం చేసిన తరువాత గాని దీన్ని చదవాలని తాకీదు చేశారు. కనుక రెండు రోజుల వరకు ప్రయాణిం చిన తరువాత ఆయన ఈ ఉత్తరాన్ని చదివారు. అందు ఇలా రాసి ఉంది:

"మీరు నా ఈ లేఖను చదివినప్పుడు ముందుకు సాగి మక్కా మరియు తాయెఫ్ నడుమగల నఖ్లా వరకు వెళ్ళి ఆగండి. అక్కడ ఖురైషులకు చెందిన ఓ బిడారం కోసం కాచుకొని ఉండండి. మాకు సమాచారం పంపించండి."

---

15. ఉషైరా. ఉసైరా అని కూడా అనటం జరిగింది. యన్బూ చుట్టుప్రక్కల్లో ఉన్నటువంటి ఒక ప్రాంతం పేరు.

https://teluguislam.net



దళం నాయకుడు అది చదివి ప్రవక్త (స)ను విధేయిస్తూ తన అనుచరులకు విషయాన్నంతా చెప్పి, "నేను మిమ్మల్నెవరినీ బలవంతం పెట్టడంలేదు. ఎవరు దైవమార్గంలో అమరగతి నొందదలిచాడో నా వెంట రండి, మరెవరికైతే తమ ప్రాణాలు కాపాడుకోవాలని ఉందో ఇక్కడి నుండి వెనక్కి తిరిగి వెళ్ళవచ్చు. ఇక నా విషయానికివస్తే నేను ముందుకే వెడతాను." ఈ మాటలు విన్న సహచరులంతా ఆయన వెంట సిద్ధపడి గమ్యం వైపునకు బయలుదేరారు. అయితే మార్గమధ్యంలో సఅద్ బిన్ అబీ విఖాస్(ర) మరియు ఉత్బా బిన్ గుజ్వాన్(ర)లు స్వారీచేసే ఒంటె మాయమైంది. ఈ కారణంగా వీరు వెనుకబడి పోయారు.

హజ్రత్ అబ్దుల్లా బిన్ హజష్(ర) సుదూర ప్రయాణం సాగించి నఖ్లా చేరుకున్నారు. అక్కడి నుండి ఖురైష్‌కు చెందిన ఓ వర్తక బిడారం ముందుకు కదిలిపోతోంది. ఈ బిడారం వెంట ఎండుద్రాక్ష, తోలు సామాను ఉంది. బిడారం వెంట అబ్దుల్లా బిన్ ముగైరా ఇద్దరు కుమారులు ఉస్మాన్ మరియు నౌఫిల్‌లు ఉన్నారు. వీరిద్దరు కాకుండా అమ్రూ బిన్ హజ్రమీ మరియు హకీమ్ బిన్ కైసాన్ మౌలా ముగైరాలు కూడా ప్రయాణిస్తున్నారు. ముస్లిములు కలిసి పరస్పరం చేయవలసిన కార్యక్రమం గురించి చర్చించుకోనారంభించారు. ఆ రోజు నిషిద్ధ మాసమైన రజబ్ చివరి దినం. మనం గనక పోరాటంలో పాల్గొంటే నిషిద్ధ మాస పవిత్రతను ఉల్లంఘించినట్లవుతుంది. రాత్రి గడిచే వరకు వేచి చూస్తే వీరు 'హరం' (మక్కా) హద్దుల్లోనికి వెళ్ళిపోతారు అని పరిపరి విధాల ఆలోచనలో పడిపోయారు. ఎట్టకేలకు అందరూ కలసి బిడారంపై దాడి చేయాలన్న నిర్ణయానికి వచ్చేశారు. అందులోని ఓ వ్యక్తి, అమ్రూ బిన్ హజ్రమీపై బాణాన్ని వదిలి చంపివేశాడు. మిగతా వారు ఉస్మాన్ మరియు హకీమ్‌లను బంధించారు. అయితే నౌఫిల్ మాత్రం పారిపోవడంలో కృతకృత్యుడయ్యాడు. ఆ తరువాత వీరు ఇద్దరు ఖైదీలు మరియు బిడారంలోని వర్తక సామగ్రినంతా వెంటబెట్టుకొని మదీనాకు చేరారు. యుద్ధ ధనం నుండి ఖుమ్స్ (అయిదో వంతు) తీసి పంచుకున్నారు కూడా.[16] ఇవి ఇస్లామీయ చరిత్రలోని మొదటి ఖుమ్స్, మొదటి హత్య మరియు మొదటి బందీలు.

---

16. చరిత్రకారుల కథనం మాత్రం ఇదే. అయితే ఖుమ్స్ (అయిదో వంతు) ధనం తీసి పంచుకునే ఆదేశం బద్ర్ యుద్ధం జరిగినప్పుడు అవతరించిన ఆదేశం. ఈ కారణంగా ఖుమ్స్ పంపకం గురించి వచ్చిన వివరాలన్నీ బద్ర్ యుద్ధం తరువాతివే. అంతకు పూర్వం ఖుమ్స్ పంపకం గురించి ముస్లిములకు తెలియదు.

https://teluguislam.net



దైవప్రవక్త(స), వారి ఈ ప్రవర్తనను నిరసిస్తూ,“ నేను మిమ్మల్ని హరాం (నిషిద్ధ) నెలలో యుద్ధం చేసే ఆదేశం ఇవ్వలేదు, ఖైదీలు మరియు ధన పంపకం గురించి కూడా ఎలాంటి సూచనలు ఇవ్వలేదు” అని అన్నారు.

ఈ సంఘటన జరిగిన తరువాత ముష్రిక్కులకు, ముస్లిములు అల్లాహ్ నిషిద్ధం చేసిన మాసాలను ధర్మసమ్మతం చేసుకున్నారు” అని ప్రచారం చేసే అవకాశం లభించింది. ఈ విషయంలో పెద్ద రాద్ధాంతాన్ని లేవనెత్తారు. చివరికి అల్లాహ్ దైవవాణి ద్వారా ఈ ప్రచారాన్ని ఖండిస్తూ, ముష్రిక్కులు ఏ వైఖరినైతే అవలంబిస్తున్నారో అది ముస్లిములు చేసిన అపచారంకంటే ఎంతో పెద్ద నేరం అని తెలియజేయడం జరిగింది. దివ్యవాణి ఇలా ఉంది:

يَسْـَٔلُوْنَكَ عَنِ الشَّهْرِ الْحَرَامِ قِتَالٍ فِيْهِ ۭ قُلْ قِتَالٌ فِيْهِ كَبِيْرٌ ۭ وَصَدٌّ عَنْ سَبِيْلِ اللّٰهِ وَكُفْرٌۢ بِهٖ وَالْمَسْجِدِ الْحَرَامِ ۤ وَاِخْرَاجُ اَھْلِهٖ مِنْهُ اَكْبَرُ عِنْدَ اللّٰهِ ۚ وَالْفِتْنَةُ اَكْبَرُ مِنَ الْقَتْلِ ۭ

“నిషిద్ధ మాసంలో యుద్ధం చెయ్యటాన్ని గురించి ప్రజలు నిన్ను అడుగుతారు. వారికి ఇలా సమాధానం చెప్పు: “ఆ మాసంలో యుద్ధం చెయ్యడం మహా నేరమే. కాని అల్లాహ్ మార్గంలో అవరోధాలు కల్పించడం, అల్లాహ్‌ను తిరస్కరించడం, అల్లాహ్ ఆరాధకులను ‘మస్జిదె హరామ్’ను దర్శించకుండా ఆటంకపర్చడం, అందులో ఉండేవారిని బయటకు గెంటి వేయటం అల్లాహ్ దృష్టిలో అంతకంటే గొప్ప నేరం. ఇంకా హింస ద్వారా పరధర్మాన్ని అణచడం రక్తపాతం కంటే తీవ్రమైనది.” (2-217)

హంతకులుగా ప్రచారం చేయబడుతున్న ముస్లిముల సదాచరణ విషయమై బహుదైవారాధకులు చేస్తున్న రాద్ధాంతానికి అసలు తావే లేదని ఈ ఖుర్‌ఆన్ వాక్యం తేటతెల్లం చేసింది. ఎందుకంటే, ఖురైషులు ఇస్లామ్‌కు వ్యతిరేకంగా అవలంబిస్తున్న వైఖరిలో మరియు వారిపై జరిపే దౌర్జన్య కాండలో ఈ విలువలను ఎప్పుడో తుంగలో త్రొక్కడం జరిగింది. హిజ్రత్ చేసి మదీనాకు వెళ్ళిన ముస్లిముల ఆస్తిపాస్తులను జప్తు చేసుకోవడం, ఇస్లామ్ ప్రవక్త(స)ను హతమార్చే ప్రయత్నం చేయటం లాంటి వికృత చేష్టలు మక్కాకు

*17. ఈ సరాయా మరియు గజ్వాల వివరాలను ఈ దిగువ గ్రంథాల నుండి సేకరించడం జరిగింది. జాదుల్ ముఆద్-2/83-85; ఇబ్నె హష్షామ్-1/591-605;*

https://teluguislam.net



బయట జరిగినవా? ప్రస్తుతం ఈ 'పరిశుద్ధత' అనే ఊహ వారిలో ఇప్పుడు ఎందుకు పుట్టుకొచ్చినట్లు? ముష్రిక్కులు ఏ దుష్ప్రచార తుఫానును లేవనెత్తు తున్నారో అది వారికి సిగ్గుచేటైన విషయం.

ఆ తరువాత మహాప్రవక్త(స) ఆ ఇద్దరు ఖైదీలను విడిచిపెట్టేశారు. చనిపోయిన వ్యక్తి తాలూకు రక్తపరిహారాన్ని వారి సంరక్షకులకు అందజేశారు.[17]

ఇవీ బద్ర్ యుద్ధానికి పూర్వం జరిగిన సరియ్యాలు, గజ్వాలు. వీటిలో ఏ ఒక్క పోరాటంలోనూ వినాశనంగాని, హత్యలుగాని, దోపిడీగాని జరగలేదు. కర్జ్ బిన్ జాబిర్ పహరీ నాయకత్వంలో ముష్రిక్కులే దీనికి పాల్పడ్డారు. కాబట్టి దోపిడీకి ఆరంభం ముష్రిక్కుల వైపు నుండే జరిగింది. ఇంతకు పూర్వం వారు అనేక దౌర్జన్యాలకు పాల్పడి ఉన్న విషయం కూడా మనకు తెలుసు.

ఇటు సరియ్యా అబ్దుల్లా బిన్ హజష్ సంఘటన జరిగిన తరువాత మక్కా బహుదైవారాధకుల భయం వికృతరూపంలో ముందుకొచ్చి నిలుచుంది. వారికి ఇది ప్రమాదంగా పరిణమించింది. వారు ఏ చిక్కుల్లోనైతే పడతామని తలిచారో, ఇప్పుడు నిజంగానే ఆ చిక్కుల్లో వచ్చిపడ్డారు. మదీనా నాయకత్వం ఎంతో వివేచనతో కూడిన నాయకత్వం అని ఇప్పుడు వారికి తెలిసిపోయింది. వారి ప్రతి కదలికపై, ప్రతి వర్తక బిడారంపై దృష్టిని కేంద్రీకరించి ఉన్న యదార్థం బట్టబయలైంది. ముస్లిములు అనుకుంటే మూడు వందల మైళ్ళ (దాదాపు అయిదు వందల పైచిలుకు కిలోమీటర్లు) దూరం వరకు ప్రయాణించి వచ్చి వారి ప్రాంతాల్లో చొరబడి తలపడగలరు, చంపగలరు, ఖైదీలుగా పట్టుకొనిపోగలరు, వారి సొత్తును దోచుకొని క్షేమంగా తిరిగి వెళ్ళిపోగలరు అనే భయం పట్టుకుంది. ఇక సిరియాలో వ్యాపారం చేయడం శాశ్వతంగా ప్రమాదంతో కూడుకున్న విషయమని ముష్రిక్కులు గ్రహించారు. అయినప్పటికీ, ఇంకనూ వారు తమ తలబిరుసుతనాన్ని వదల్లేదు. జుహైనా మరియు బనూ జమ్రా తెగలతో జరిగిన సంధికి దిగిరావడానికి బదులు వారు తమ పౌరుషం, రౌద్రం మరియు వైషమ్యాల్లో మరికొంత ముందుకే అడుగు

---

*రహ్మతుల్ లిల్ ఆలమీన్-1/115, 116; 2/215, 216, 468-470. ఈ ఆధారాల్లో సరాయా మరియు గజ్వాల క్రమం మరియు అందు పాల్గొన్న వారి సంఖ్య గురించి అభిప్రాయభేదం ఉంది. మేము అల్లామా ఇబ్నె ఖైమ్ మరియు అల్లామా మన్సూర్‌పూరి పరిశోధనలను సరియైనవిగా తలిచాము.*

https://teluguislam.net



వేశారు. వారి సర్దారులు, మేధావులు, ముస్లిముల ఇండ్లల్లో దూరి వారిని తుదముట్టిస్తామన్న బెదిరింపును అమలు చేయడానికే నిర్ణయించుకున్నారు. ఈ ఉద్వేగమే వారిని బద్ర్ యుద్ధ మైదానానికి చేర్చింది.

ఇక ముస్లిముల విషయానికి వస్తే, హజ్రత్ అబ్దుల్లా బిన్ హజష్ (ర)గారి సరియ్యా తరువాత అల్లాహ్, షాబాన్ నెల హి.శ. 2లో యుద్ధం ఫర్జ్ (విధిగా) చేశాడు. ఈ సందర్భంగా అనేక ఖుర్ఆన్ ఆయత్‌లు అవతరించ నారంభించాయి. ఆ ఖుర్ఆన్ వాక్యాలు ఇవి:

وَقَاتِلُوا فِي سَبِيلِ اللَّهِ الَّذِينَ يُقَاتِلُونَكُمْ وَلَا تَعْتَدُوا إِنَّ اللَّهَ لَا يُحِبُّ الْمُعْتَدِينَ ﴿١٩٠﴾ وَاقْتُلُوهُمْ حَيْثُ ثَقِفْتُمُوهُمْ وَأَخْرِجُوهُم مِّنْ حَيْثُ أَخْرَجُوكُمْ وَالْفِتْنَةُ أَشَدُّ مِنَ الْقَتْلِ وَلَا تُقَاتِلُوهُمْ عِندَ الْمَسْجِدِ الْحَرَامِ حَتَّىٰ يُقَاتِلُوكُمْ فِيهِ فَإِن قَاتَلُوكُمْ فَاقْتُلُوهُمْ كَذَٰلِكَ جَزَاءُ الْكَافِرِينَ ﴿١٩١﴾ فَإِنِ انتَهَوْا فَإِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿١٩٢﴾ وَقَاتِلُوهُمْ حَتَّىٰ لَا تَكُونَ فِتْنَةٌ وَيَكُونَ الدِّينُ لِلَّهِ فَإِنِ انتَهَوْا فَلَا عُدْوَانَ إِلَّا عَلَى الظَّالِمِينَ ﴿١٩٣﴾

"మీతో పోరాడే వారితో మీరూ అల్లాహ్ మార్గంలో పోరాడండి. కాని హద్దులు అతిక్రమించకండి. హద్దులను అతిక్రమించేవారిని అల్లాహ్ ప్రేమించడు. మీకు వారు ఎక్కడ ఎదురైనా, మీరు వారితో పోరాడండి. మిమ్మల్ని వారు ఎక్కడ నుండి పారద్రోలారో, అక్కడ నుండి మీరూ వారిని పార ద్రోలండి. చంపడం చెడ్డదే. కాని ఫిత్నా (పీడన) అంతకంటే చెడ్డది. 'మస్జిదె హరామ్' వద్ద వారు మీతో యుద్ధం చేయనంత వరకు, మీరూ వారితో యుద్ధం చేయకండి. కాని వారే అక్కడ కయ్యానికి కాలుదువ్వితే, మీరూ వారిని చంపడానికి వెనుదీయకండి. అవిశ్వాసులకు ఇదే తగిన శిక్ష. వారు యుద్ధం చేయడం మానుకుంటే (మీరూ మానండి), అల్లాహ్ క్షమించే వాడూ, కరుణించేవాడూ అనే విషయం తెలుసుకోండి.

పీడన (ఫిత్నా) అంతమయ్యే వరకు, దైవధర్మం స్థాపించబడే వరకు మీరు వారితో యుద్ధం చేస్తూనే ఉండండి. తరువాత వారు దానిని మాను కుంటే, దౌర్జన్యపరులను తప్ప మరెవ్వరినీ శిక్షించకూడదు." (2:190-193)

ఆ తరువాత వెనువెంటనే మరో రకమైన ఆయత్‌లు అవతరించబడ్డాయి. ఈ ఆయత్‌లలో యుద్ధం ఎలా చేయాలో తెలుపుతూ దాని కోసం ప్రోత్సహించడం జరిగింది. అదేకాకుండా కొన్ని ఆదేశాలు కూడా ఉన్నాయి వాటిలో.

فَإِذَا لَقِيتُمُ الَّذِينَ كَفَرُوا فَضَرْبَ الرِّقَابِ حَتَّىٰ إِذَا أَثْخَنتُمُوهُمْ فَشُدُّوا الْوَثَاقَ فَإِمَّا مَنًّا بَعْدُ وَإِمَّا فِدَاءً حَتَّىٰ تَضَعَ الْحَرْبُ أَوْزَارَهَا ۚ ذَٰلِكَ وَلَوْ يَشَاءُ اللَّهُ لَانتَصَرَ مِنْهُمْ وَلَٰكِن لِّيَبْلُوَ بَعْضَكُم بِبَعْضٍ ۗ وَالَّذِينَ قُتِلُوا فِي سَبِيلِ اللَّهِ فَلَن يُضِلَّ أَعْمَالَهُمْ ۝ سَيَهْدِيهِمْ وَيُصْلِحُ بَالَهُمْ ۝ وَيُدْخِلُهُمُ الْجَنَّةَ عَرَّفَهَا لَهُمْ ۝ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِن تَنصُرُوا اللَّهَ يَنصُرْكُمْ وَيُثَبِّتْ أَقْدَامَكُمْ ۝

"కనుక మీరు ఈ అవిశ్వాసులతో తలపడినప్పుడు, వారి మెడలను ఖండించడమే మీరు చేయవలసిన మొదటి పని. చివరకు మీరు వారిని పూర్తిగా అణచివేసిన తరువాత ఖైదీలను గట్టిగా బంధించండి. ఆ తరువాత (మీకు ఇలా చేసే అధికారం ఉంది) వారికి మేలైనా చేయండి. లేదా వారి నుండి పరిహారం (సొమ్ము) తీసుకొని వదలివేయండి. యుద్ధంలో తమ ఆయుధాలు క్రింద పడవేసే వరకు (ఇలా జరగాలి). ఇది మీరు చేయవలసిన పని. అల్లాహ్ తలచుకుంటే స్వయంగా ఆయనే వారిని ఎదుర్కొనేవాడు. అయితే మిమ్మల్ని ఒకరి ద్వారా మరొకరిని పరీక్షించడానికి (ఆయన ఈ విధానాన్ని అవలంబించాడు). అల్లాహ్ తన మార్గంలో చంపబడిన వారి కర్మలను ఎంత మాత్రం వ్యర్థం చేయడు. ఆయన వారికి మార్గం చూపుతాడు, వారి స్థితిని చక్కబరుస్తాడు, తాను వారికి తెలియజేసిన స్వర్గంలో వారిని ప్రవేశింపజేస్తాడు.

విశ్వాసులారా! మీరు అల్లాహ్‌కు సహాయం చేస్తే ఆయన మీకు సహాయం చేస్తాడు. మీ పాదాలను స్థిరంగా ఉంచుతాడు." (47: 4-7)

ఆ తరువాత అల్లాహ్, యుద్ధం ఆదేశం విన్నంతనే బెదిరిపోయి భయ కంపితులైన వారిని విమర్శిస్తూ ఇలా సెలవిస్తున్నాడు:

https://teluguislam.net



فَإِذَآ أُنزِلَتْ سُورَةٌ مُّحْكَمَةٌ وَذُكِرَ فِيهَا الْقِتَالُ ۙ رَأَيْتَ الَّذِينَ فِي قُلُوبِهِم مَّرَضٌ يَنظُرُونَ إِلَيْكَ نَظَرَ الْمَغْشِيِّ عَلَيْهِ مِنَ الْمَوْتِ ۖ فَأَوْلَىٰ لَهُمْ ⑳

విశ్వాసులు "(యుద్ధానికి సంబంధించిన ఆదేశంగల) సూరా ఏదైనా ఎందుకు అవతరించదు" అని అంటూ ఉండేవారు. కాని యుద్ధ ప్రస్తావన గల నిర్దిష్టమైన సూరా అవతరింపజేయబడినప్పుడు తమ హృదయాలలో వ్యాధిగల వారు (కాపట్యంగలవారు), మరణం ఆవహించిన వారి మాదిరిగా నీ వైపు చూడటాన్ని నీవు గమనిస్తావు. వారి వైఖరి ఎంతో శోచనీయమైనది." (47 : 20)

యదార్థం ఏమిటంటే, యుద్ధాన్ని విధిగా చేయడం, దాన్ని ప్రోత్సహించడం, మరి యుద్ధం కోసం సమాయత్తమవడం అప్పటి పరిస్థితులకు పూర్తిగా అనుగుణమైన చర్య. పరిస్థితులను నిశితంగా బేరీజువేసే ఏ సైనిక కమాండరు అయినా ఆ పరిస్థితుల్లో తన సైన్యాన్ని సమాయత్తపరచి శత్రువును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండమని ఆదేశాలిస్తాడు. ప్రత్యక్ష మరియు పరోక్ష విషయాలను తెలిసిన అల్లాహ్ అలాంటి ఆదేశాలెందుకు ఇవ్వడు మరి? నిజం చెప్పాలంటే, పరిస్థితులు, సత్యం మరియు అసత్యం నడుమ ఓ రక్తపాతంతో కూడిన యుద్ధం జరుగబోతోందని తెలియజేస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా, సరియ్యా అబ్దుల్లా బిన్ హజష్ తరువాత బహుదైవారాధకుల పౌరుషం మరియు ఆత్మాభిమానానికి పెద్ద దెబ్బ తగిలింది. ఈ సంఘటన వారికి భరింపశక్యంకానిదైపోయింది.

యుద్ధ ఆదేశాలు గల ఈ దైవవాణి అవతరణ సందర్భాన్ని బట్టి చూస్తే, త్వరలోనే ఓ భీకర యుద్ధం జరగబోతోందని, ఆ యుద్ధంలో ముస్లిములకే విజయం చేకూరబోతోందనే సూచనలు కానవస్తాయి. "వారు మిమ్మల్ని ఎక్కడ నుండి పారద్రోలారో, అక్కడ నుండి మీరూ వారిని పారద్రోలండి" అనే అల్లాహ్ ఆదేశం మరియు ఖైదీలను గట్టిగా బంధించడం మరియు మీ విరోధుల్ని అణచివేయండి అనే సూచన మరియు ఈ యుద్ధాన్ని కొనసాగించండి అనే ఆదేశాన్ని బట్టి చూస్తే, అంతిమ ప్రాబల్యం ముస్లిములకే దక్కనుందనే విషయం విశదమవుతోంది. అయితే ఈ ఆదేశం సంకేతాలు సంజ్ఞల రూపంలో ఇవ్వబడిన ఆదేశం. ఎవరైతే దైవమార్గంలో యుద్ధం చేయడానికి ఎంత

https://teluguislam.net



ఉత్సాహంగా, ఆసక్తిగా పాల్గొన నిశ్చయించుకున్నాడో అతడు దాన్ని అమలు చేసి చూపించవలసి ఉంటుంది అన్నదే ఈ ఆదేశం ముఖ్యోద్దేశ్యం.

అదే కాదు, ఆ రోజుల్లోనే, అంటే షాబాన్ నెల, హి.శ. 2 (క్రీ.శ. ఫిబ్రవరి 624)లో, దైవం, బైతుల్ మగ్దిస్‌కు బదులు కాబాను ఖిబ్లాగా చేసుకోవాలని ఆదేశించాడు. అంటే, నమాజు చేసేటప్పుడు ఇక బైతుల్ మగ్దిస్ అభిముఖంగా కాక కాబా గృహానికి అభిముఖంగా నిలబడి నమాజు చేయాలి. ఈ ఆదేశం వల్ల ఒనగూడిన మరో ప్రయోజనం ఏమిటంటే, అప్పటివరకు, కేవలం ముస్లిములలో చీలిక తేవడానికి కపట నాటకమాడుతూ ముస్లిములుగా ప్రకటించుకుంటూ ఉన్న బలహీనులైన కపట యూదులు కాబా గృహాన్ని ఖిబ్లాగా చేసిన తరువాత తమ కాపట్యాన్ని దాచుకోలేక బయటపడిపోయారు. ముస్లిములను వీడి తమ అసలు వర్గాల్లోనికి పోయి చేరారు. ఇలా ముస్లిముల నుండి అనేక మంది విద్రోహులు బయటకు వెళ్ళిపోవడం జరిగింది.

ఖిబ్లా మార్పు సంఘటనలోని మరో సున్నితమైన విషయం ఏమిటంటే, ఇక ఓ క్రొత్త శకం ఆరంభం కానుంది, ఆ శకం ఈ ఖిబ్లాను హస్తగతం చేసుకో నంతవరకు ప్రారంభం కాజాలదు. ఎందుకంటే, ఓ జాతికి ఓ ఖిబ్లా నిర్ణయించ బడి అది శత్రువుల చేతిలో ఉంటే ఎలా? అందుకని దాన్ని శత్రువుల చేతి నుండి ఏదో విధంగా హస్తగతం చేసుకోవడం అవసరం అన్నదే సున్నిత విషయం.

ఈ ఆదేశాలు, ఈ సూచనలు అవతరించిన తరువాత ముస్లిముల ఆనందం అతిశయించింది. వారిలో దైవమార్గంలో జిహాద్ చేసే ఉత్సాహం, శత్రువును మార్కొనే కోరిక మరింత పెల్లుబుకింది.